విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ౧౦౩ వ సం | ఏప్రిలు 6 వ తేది 1936 సోమవారము | అర్థ సం॥ చందా రూ౩

సంపుటము ౧౦ | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౮౦

రాష్ట్రపాలకుడు ప్రోత్సహించిన ఆయుధ క్రీడారంగము

భాన్సా క్షాత్ర విద్యాలయ విధానము

[అనువాదకులు - సున్నం శ్రీరామనృసింహాచారు.]

[illegible]

రావి నారాయణరెడ్డిగారు

[illegible]

... "Son of the soil" ...

... (Sentimentalism) ... (Ambition) ...

... (Citizenship) ... (Civilian) ...

[illegible]

లేదా కనబడకుండును. ఇటలీజాతియంతయు యిట్లు సైనికకట్టుబాట్లు చేసికొనుచున్నది. రయితులు, సాహుకార్లు, డాక్టర్లు ఉపాధ్యాయులు మరియే యితర ఉద్యోగియునైనను సరియే దేశమాతే పిలుపునకు సిద్ధముగ నుండవలయును.

మాధ్యమిక, ఉన్నతవిద్యాలయములన్నిటిలోను యుద్ధజీవితము యొక్క ప్రభావమును ఉద్దేశపరచు భాషలో సైనికవిజ్ఞానమును ప్రబోధింపవలెను. "గ్రంథము - ఖడ్గము" - యీ సూత్రరత్నమును సర్వదా ప్రతి ఇటలీదేశీయుడు జ్ఞాపకముంచుకొనవలెనని ఫాసిస్టుసిద్ధాంతము చెప్పుచున్నది. మనయొక్క పూర్వపు వేదశాస్త్రములు యిట్లు చెప్పుటలేదా?

శ్లో॥ అగ్రతశ్చతురో వేదాః
పృష్ఠతః సశరం ధనుః
ఇదం బ్రాహ్మ మిదం క్షాత్రం
శాపాదపి శరాదపి॥

ఈశ్లోక సారాంశము—విద్యార్థికి ముందుగా పూర్ణవిజ్ఞానము (చతుర్వేదములు) నేర్పించుము తర్వాత ధనుర్విద్య, శస్త్రవిద్య బోధింపుము. అప్పుడు అతడు వైజ్ఞానికము (బ్రహ్మవిద్యా) బలముతోను, క్షాత్రధర్మముతోడను తనశత్రువులను జయించును.

మనము యీనాడు ఆత్మాచార పరులముగను, వేదాంతులముగను తయారైతిమి. పూర్వపు గ్రంథములను కేవలము వైరాగికదృష్టితోనే చదువుచు, మన నిత్యవ్యవహారములలో ప్రేమ, అహింసా, శాంతకర్మలను పాడుచు నున్నాము. ప్రపంచములో యితరజాతులవారు ప్రథమమున ప్రత్యక్షకార్యవాదులు (Realists) అగుదురు. అనంతరము వేదాంతులుగనుండి వారి యువకులకు సైనికశిక్షను నేర్పించుచున్నారు. నాజీనాయకుడు బెదరింపుల మధ్యనుండి బవేరియాలో క్రిశ్చియన్ [illegible] సంఘమువారు [illegible] సంవత్సరములకు పైబడినవారి నందరిని సైనికులుగావలెనని ఆజ్ఞాపించిరి. జర్మనీలో పిల్లలను యువకులకు సైనికశిక్ష అత్యావశ్యకమని శాసనము గావింపబడెను. ప్రతియువకుడు [illegible] సంవత్సరమైనను [illegible] సైనికశిక్షపూర్తియై యోగ్యతాపత్రములు సంపాదించువరకు వివాహములు చేసికొనుటగాని, ప్రేమప్రకటనలనుగాని, నృత్యములనుగాని అధికారులు నిరుత్సాహ పరచుచున్నారు.

వేలాది యువతులు మహిళా [illegible] సేవా సంఘములలో జేరుచున్నారు. దేశముయొక్క [illegible] సమయములలో పురుషులు యుద్ధరంగమున పోరాడుచుండగా యీయువతులు వ్యవసాయము, పరిశ్రమలు మున్నగు కార్యక్రమములలో నిమగ్నులైయుందురు. [illegible] సైనిక శిబిరములలోనుండి వీరరసాస్వాదమును [illegible] గావించుటయే విశేషమని జర్మనీయువతులు సగర్వముగ భావింతురు. భారతప్రజలలో కార్యరూపమును [illegible] నూతనశక్తిని ప్రబోధింపు గ్రంథకోశనులద్వారా మన వైజ్ఞానిక నాయకులను, [illegible] సైనికశిక్షణమును వృద్ధిచేయుటకు మార్గదర్శులు కావలెను.

ఇక ఇంగ్లండులో యువకుల నెట్లు తయారు చేయుచున్నారో గమనింతము. జాతి శాశ్వతముగ నిలుచుటకు యువకులశరీరములు శక్తివంతముగయుండవలెనని ఆంగ్లేయ విద్యాశాఖవారు తీర్మానించిరి. ఆంగ్లేయుల శారీరక పరిశ్రమలలో ఈతకొట్టుట చాలాప్రాముఖ్యమైనది. 1930—31 సంవత్సరములో [illegible] ప్రాథమికపాఠశాలలలో [illegible] యువకులు యీతకొట్ట నేర్చుకొనిరి. అందులో [illegible] 1933 సంవత్సరములో [illegible] విద్యాసంఘమువారు [illegible] 1933లో [illegible]

రాష్ట్రపాలకుడు ప్రోత్సహించిన ఆయుధ క్రీడారంగము

౧వ పేజీ తరువాయి

600 మండికలకు ఆంగ్లదేశము లంకయై చుట్టు సముద్రము ఉండుటచేత ఈతను ప్రధానముగ చేసి సామ్రాజ్యములను సంపాదించి, నిలబెట్టుకొని పాలించుచున్నారు! ఏదేశమునుచూచియైనను మనభారతీయులు సత్వరముగ సైనికశిక్ష నలవరచుకొను భాగ్యము కలుగకుండునా?

ఆసియాఖండములో స్వతంత్ర జాతులుగనుండి ఐరోపాదేశీయులచేత శిక్షణపొందుచున్నట్టి కొన్నిజాతుల యుదాహరణముల నిచ్చెదను. చైనా డిక్టేటరుగారున్న ఛియాంగ్ కెయిషేక్, కారాగారమునకు పంపు ఖైదీలందరికిని జైలులో సైనికశిక్షను నేర్పించుటకు ఉత్తర్వు చెప్పుమని ఉన్నతన్యాయస్థానములకు ఆజ్ఞనిచ్చెను. ఇందుచేత అవసరమువచ్చినపుడు ఖైదీలందరును యుద్ధమునవచ్చిన దేశసేవ చేయగలరని వారియుద్దేశము.

పర్షియాలో ౨౦—౩౦ సంవత్సరములమధ్యయువకులందరును ఏదియైనను ఒకమిలిటరీ శాఖలో పనిచేయవలసియుండును. స్వదేశములో నున్నను, విదేశములోనున్నను పర్షియాదేశీయుడు విధిగా ఎప్పుడో ఒకప్పుడు ౧౮ నెలలు నిర్బంధ సైనికశిక్షను పొందవలెను. సైనికశిక్ష నేర్చుకొనువారికి దూరమునుండివచ్చిననూ రాకపోకలఖర్చులను ప్రభుత్వమువారు ఇచ్చెదరు. ఎవరు పర్షియా ప్రభుత్వాజ్ఞలను విననో వారిని అనేకవిధములుగ శిక్షించెదరు. అట్టిధిక్కరించువారికి పర్షియా జాతీయతనుకోల్పోవుటగాని, లేదా కారాగార నిర్బంధము గాని యివ్వబడును.

అఫ్ఘనిస్థానములో క్రమక్రమముగ మిలిటరీ పాఠశాలలను స్థాపించుచున్నారు. వాయువిమాన శిక్షణను, మిలిటరీ ట్రయినింగునకును తమయువకులను ఐరోపాదేశములకు పంపుచున్నారు. మజార్—ఇ—షరీఫునగరములో అశ్వికశిక్షణలోను, ఆర్టిలరీలోను ఉద్యోగియులను తయారుచేయుటకై రెండుపాఠశాలలను స్థాపించిరి.

జపానులో 75 సంవత్సరములలో సంభవించిన బ్రహ్మాండమైన మార్పును మనము ఆశ్చర్యగ్రస్తుల పరిశీలించు టవసరము. 1842 సంవత్సరములో జపానుదేశీయులు మేల్కాంచిరి. ఐరోపాదేశీయుల ఔన్నత్యరహస్యము వారి సైనికశాస్త్రములోనే కలదని గ్రహించిరి. ప్రపంచములో పురాతనజాతులలో నొకటియైన జపాను, నవీనముగ జయులు దేరిన పాశ్చాత్యజాతులయొక్క అనుకరణము చేయుట హీనముగభావించిరి. తమకన్న పాశ్చాత్యజాతులు తక్కువవారను అహంకారము గ్రోధియు [Conservative]లలో ప్రబలియుండెను. పాశ్చాత్యదేశీయ సైనికవిద్యను నేర్పించుటనువారు ప్రతిఘటింప మొదలిడిరి. అందువే పాశ్చాత్యసాంప్రదాయములు కొందలయునవారిని క్రోధియులు పలు నిందలపాలు చేసిరి. అనగా అపహాస్యము, సాంఘిక బహిష్కారము, చెప్పులుకొట్టించుట, చివర కొందరిని [illegible] బహిరంగముగ [illegible] జరిగెను. హిందువులు పానిపట్టు యుద్ధరంగమున మరియు ప్లాసీయుద్ధరంగమున ఘోర పరాభవమునుపొంది గుణపాఠము నేర్చుకొనలేదు అట్లే 1852సంవత్సరములో జపానుకు బుద్ధివచ్చినటుల అమెరికా పాఠము నేర్పెను. ఈసంవత్సరములోనే కొమ్మొడోర్ పెర్రీ అనువాతడు, తన నౌకాదళముతో జపాను [illegible] బెదిరించెను. [illegible]

[illegible]

వద్దనుండియైననూ నేర్చుకొనుటకు సిద్ధపడెను. అస్పృశ్యుడవుచుడైడి వానివద్దనుండియైననూ సద్ధర్మము స్వీకరింపవచ్చును.

జపాను మేల్కాంచి పాఠము నేర్చుకొనెను. కాని మనము యింకను మొండిమువదలి శ్రద్ధవహింపలేదు. జపానీయులు బౌద్ధమతమున్నను ప్రత్యక్ష కార్యవాదులు. కానిమనము స్వప్నకాముకులుగనే యున్నారము. ఐరోపాదేశీయుల ఆధునిక సైనిక విధానము యొక్క ప్రాశస్త్యమును జపానీయులు గ్రహించి ఆ శాస్త్రవిజ్ఞానముకొరకును, యుద్ధకళాభ్యాసము కొరకును పరుగిడ మొదలిడిరి. ౧౮౭౦లో జపాను ప్రభుత్వమువారు తమ యువకులను ఇంగ్లండు జర్మనీదేశములకు సైనిక విద్యాభ్యాసమునకై పంపియుండిరి. జపానుయొక్క సైనిక విధానమును జర్మనుపద్ధతిని, నౌకాదళ విధానమును ఆంగ్లేయ పద్ధతిని ఏర్పాటుచేసి జర్మను, ఇంగ్లీషు ఉద్యోగియులను తమ సైనిక శిక్షణాలయములలో నియమించిరి.

౧౮౭౨లో ప్రథమ సైనికవిద్యాలయముకై యోటొనగరములో స్థాపించబడెను. ౧౮౭౫లో సామ్రాజ్యశాసన మొకటి ప్రకటింపబడెను. దానిలో వివరించినదేమనగా— ప్రతి జపానీయుడు తాను యుద్ధజాతి (కులము)కి చెందినను చెందకపోయినను సరియే విధిగా సైనికశిక్షను పొంది తీరవలయును. అంతవరకు మన హిందూస్థానమునవలెనే జపానులో కూడ వర్ణవ్యవస్థ యుండెడిది. "సమురాయి" అను క్షత్రియుడు తప్ప మిగత ఏయితర కులమువారును పోరాడుటకుగాని సైనికదళములో చేరుటకుగాని హక్కు లేకుండెను. ౧౮౭౭లో స్టాఫ్ కాలేజి స్థాపించి సైనిక విధానములో మార్పులు గావించిరి. ౧౮౭౮లో జపానులో ౧౬ మిలిటరీ కళాశాలలు, ౧౬౦౨ విద్యార్థులు పాశ్చాత్య సైనిక విధానము నభ్యసించుచుండిరి. ౧౮౯౪ లో జపాను, చైనామీద యుద్ధమును ప్రకటించెను. ఒకలక్ష నలుబదివేల సైన్యముతో చైనాను సముద్రముమీద, భూమిమీదకూడ పోరియోడించెను. పాశ్చాత్య సైనికవిధానములో నేర్పరియైన జపాను మరి పది సంవత్సరములకు రష్యాతో యుద్ధమునప్పి పూర్తిగా నోడించెను. అనగా జపానుజాతి నిరంతరదీక్షతో విశేష పరిశ్రమగావించి ఐరోపాయుద్ధక్రీడయగు శత్రు ప్రజా మారణ విధానము (European game of mass killing) ను నేర్చుకొని జీర్ణింపజేసికొనినది. జపానును గురించి ఐరోపాదేశము లేమనుకొనుచున్నవో చూడుడు. లండను టైమ్సు యిట్లు వ్రాయుచున్నది:—

"జపానుయొక్క అత్యున్నతమైన స్థితిని, దానికిగల యుద్ధకౌశలమును వర్ణింప వీలులేదు. వారిదేశమును ఒకశత్రుజాతికాదు కొన్నిశత్రుజాతులు కలసి పోరాడినను జయించుటకష్టము. వారి నావికాదళమును ఒక ఇంగ్లండు తప్ప మరియే యితరజాతికూడ జయింపలేదు. రష్యాను గడగడలాడించిన నాటికన్న యీరోజున జపాను రెట్టింపుగా తనసైనికబలమును వృద్ధిచేసెను. ఇంకను వృద్ధిచేయుచున్నది. జపాను సైన్యముయొక్క సంఖ్యా బాహుళ్యము, వారి నిర్మాణ చాతుర్యత, అపారమైన యుద్ధసామగ్రి, సైనికాధికారుల ప్రావీణ్యత, [illegible] సైనికదళములో [illegible]

[illegible]

[illegible] ప్రకటించుచునేయుండెడివా చెయ్యి సత్వరము [illegible] బౌద్ధమత ప్రచారములవలన హిందూస్థానమంతటిలోను అపూర్వమైన మార్పుకలిగెను. అహింసా తత్వములను సాధించుటకుగాను మనము యత్నించబోయితిమి. తత్ఫలముగ అతిబలవంతమైనట్టియు, భయంకరమైనట్టియు [illegible] జాతులవారు పశ్చిమోత్తర సరిహద్దులద్వారా దండయాత్రలు సలిపిరి. మనము పాశవికమైన దాడికాగలేక మనదురదృష్టవశమున పరాజితులమైతిమి. వారిని మనపాలకులుగ నంగీకరించుచు రాజీపడి, మనసోదరీలను, కుమార్తెలను అజయించినవారికి కానుకలుగా నివ్వసాగితిమి. ప్రేమ, అహింసా, శాంతి సూత్రములనానమ్మి పరాజితులైన భారతీయులు శత్రువులను నిగ్రహింపలేక నిస్పృహను చెంది భగవద్ధ్యానము, ఛాందసాచారములలో నిమగ్నులైపోయిరి. ప్రత్యక్షకార్యవాదులు (In the phraseology of this matter of back world) హేతువాదదృష్టితో దీనిని మనోదౌర్బల్యత, శారీరకబలహీనత, రక్షణశక్తిలేకపోవుట, నపుంసకత్వము—యివి హిందువులలో ఏర్పడినవనియందురు.

బౌద్ధమతము సూచించిన ప్రేమఅహింసా తత్వములను దేశములో స్థిరపరచుటకును, వృద్ధిచేయుటకును భారతావనిలో నాలవిశ్వవిద్యాలయములను స్థాపించిరి. అందులో నలంద, తక్షశిల విశ్వవిద్యాలయములలో [illegible] పదివేలవిద్యార్థుల [illegible] తయారుచేసిరట. బుద్ధునియొక్క మహావాక్యవచనములను జీర్ణింపచేసికొనుటకు ప్రచారము గావించుటకు హిందూదేశ మంతమునుమించి [illegible] వేల విద్యార్థులు ప్రతియేట తయారగుచుండిరి. ఆహా! ఏమిసిద్ధాంతము! విశ్వవిద్యాలయములలో నేర్పబడిన నిర్వీర్యగుణ పాఠములతో భారతయువకులందరు జాతీయయుద్ధకళనుండి వియుక్తులుగ చేయబడిరి. ఇట్టిపరిస్థితులలో అల్పసంఖ్యాకులైన అఫ్ఘనులు మనదేశమునకు క్రొత్తవారైనను వచ్చి కొల్లాడి భారతీయులు నివసించుచున్న దేశమును స్వల్పకాలములో బాలక్రీడ (As a child's play) గావించి జయింపగలిగిరి. సుమారు వెయ్యి సంవత్సరముల కాలము అతివిశ్వాసముతో శాంతము, అహింసా బీజములను దేశములో నాటిపోషించితిమి. దానిఫలితముగా [illegible] ప్రతివిషయములోను నిస్పృహత, [illegible] ముగ ప్రత్యర్థికెదిరింపలేకపోవుట, పామరత్వము, వృధాచింతనున్నగు వ్యర్థ సాంప్రదాయముల నలవరచుకొంటిమి. భారతవర్షముయొక్క సైనిక చరిత్రను యింతవరకు విస్పష్టముగను, నిష్పాక్షికముగను తెలిసికొంటిమి. ఇకపైన పాశ్చాత్యుల హిందూదేశ ప్రవేశమును గమనింతము.

రాబోవు వ్యాసము

రాజప్రతినిధి ఆశీర్వదించిన వీరభట శిబిరము

నిజాంరాష్ట్ర క్షేత్రయాత్ర

చిదంబర శాస్త్రి కవిల

[సంపాదకుడు—చిత్రగుప్తుడు.]

పునః పీఠిక.

[గోలకొండ పత్రిక యొక్క రెండవ సంపుటము అనుబంధభాగములో పైపేరున జాబులు ప్రకటింపబడెను. ఈ క్షేత్రయాత్ర జాబుల మూలములు నావద్దనే యుండిపోయెను. అంతలో నాకు కొన్ని సాంసారిక విపత్తులు—చిన్న కుర్రబిడ్డ చనిపోవుట, కుటుంబ విభజనము, ద్రవ్యనష్టి వగైరాలు—[అగోచర లక్ష్మియు మీకెందుకులెండి] సంభవించుట చేత క్షేత్రయాత్ర ముద్రణము కొంతకాలము ఆగిపోయెను. ఇప్పుడు మరల అసిల్సిలాను పూర్తి చేయుచున్నాను. క్రొత్త ప్రాత పాఠకుల జ్ఞాపకార్థము ఈ క్షేత్రయాత్ర పూర్వోత్తరములు జ్ఞాపకము చేయుచున్నాను.

కృష్ణాజిల్లాలోని కొవ్వూరు నివాసియు, మునుముల అప్పయ్యశాస్త్రి తమ్ముడును మద్రాసు బి.ఏ.యు యువకుడును, ఉద్యోగార్థము నిజాంరాష్ట్రములో షికార్‌కై వచ్చినవాడునునగు చిదంబరశాస్త్రి యుద్యోగాన్వేషణ సంచారంలో మోటారులలో ప్రయాణము చేయుచు తన జాబులకట్టను మరచిపోయినాడు. అవి నాచేత బడినవి. చిదంబరశాస్త్రి స్థానికులగు మాడపాటివారిని, సురవరమువారిని, కొందరిప్రొఫెసర్లను చూచినాడు, ఫలములేదు. వారు సురవరమువారి సలహాపై బూర్గులవారివద్దకుపోవుచున్న రంగ మిప్పుడు ప్రకటింపబడుచున్నది.

మరి క్రొత్తవిపత్తులు రాకుండిన నెమ్మదిగా కొలది కాలములో [illegible] పూర్తిగా ప్రకటింపబడును.

—చిత్రగుప్తుడు]

జాబు-నం॥ ౬

హైదరాబాదు ౫-౭-33.

బ్రహ్మశ్రీ అన్నగారికి నమస్కారాలు. నేను తమకు ౨౬-౬-౩౩నాడు వ్రాసిన జాబు చేరి యుంటుంది. కాని యింకా తమవద్దనుండి జవాబు రాలేదు. మొన్న ఉదయం బూర్గుల రామకృష్ణారావుగారి యింటికి వెళ్లితిని. ఇంటిముందు బ[illegible] అడుగుల బోర్డుపై "యూసుఫ్ టాన్స్" [illegible] పేటఅని పెద్దఅక్షరాలతో వ్రాయబడివుండింది. ఏమైనా పొరపాటు పడలేదుగదా అని మరల అటూయిటూ చూసేవరకు ఇంకొకపక్క గుమ్మమునకు చిన్నబోర్డుపై రావుగారి పేరు మూడు భాషలలో చిత్రించివుండడం కనబడి మనసు కొంచెం కుదుటపడింది. మెట్లెక్కి వరండా లోనుండు గుండ్రటి (రౌండు) టేబిల్ దగ్గర నిలబడితిని. అంతలో ఒక పొట్టిఆయన యొదుటికి వచ్చినాడు. నడినెత్తి పాపిట తీసిన క్రాపు [illegible] దువ్వినమూ మాటవినని వెంట్రుకలు, ఆరడుగుల కమావత్వానికి పోటీచేసే తెల్లవెంట్రుకల సమ్మేళనము, వెడల్పైన పెద్ద పెదవులు, మీసాలు సన్న [illegible] [illegible] షర్టుతో [illegible] ఎడమచేత కప్పు [illegible] పెడచేతితో సవరించుకుంటూ [illegible] పెద్దగొంతుతో [illegible] ప్రశ్నార్థకపు [illegible] "ఎక్కడికి దయచేసినారు [illegible] వచ్చినారు?" అన్నారు.

"[illegible] రామకృష్ణారావుగారితో [illegible]"

"వారితో మాట్లాడవలెను."

"నాకుచెప్పరాదా. నేను వినవచ్చులెండి, చెప్పండి."

"లేదయ్యా! ఆయనతోనే మాట్లాడవలెను. ఆయన ఉన్నాడా లేడా చెప్పవయ్యా అంటే ఇంతరాద్ధాంత మెందుకయ్యా నీకు. నీవేమి ఆయనకుమాస్తావా... ... ..."

"ఎవరైతే నేమయ్యా. పనిమీద వచ్చినవాండ్లు ఇంత తొందరపడితే యెట్లా???"

"సరే! మీరేమంటారైతే? వారున్నారా లేరా? వారికి తెలియజేస్తారా? లేదా!"

"తమపేరేమి?"

"చిదంబరశాస్త్రి. కొవ్వూరు"

"ఎందుకొచ్చారు?"

"మళ్లీ మొదటికి వచ్చినారా!"

"కాదండీ! నేనే రామకృష్ణారావును. ఏ పనిమీద వచ్చినారో చెప్పండి."

మీ ఈమాట వినేవరకు నా నెత్తిన సుత్తెతో మోదినట్లైంది. అరనిముషము నిశ్చేష్టుడనై సవరించుకొని "ఏమండీ, తమరెవరో తెలియక మాట్లాడాను, క్షమించాలి" అనియేమేమో అన్నాను. రావుగారు కండ్లు సగము మూసి ఏమిన్నీ లోపములేని తెల్లనిపలువరుస కనపడేటట్లునవ్వి, నన్ను కూర్చుండబెట్టి "యిక చెప్పండి మీకార్యమేమో" అని సెలవిచ్చినారు.

సురవరంవారు వ్రాసి యిచ్చిన జాబు చేతిలో పడవేసి నామనవంతా వినిపించుకున్నాను. చాలసేపు వారు విచారంగా ఆలోచించారు. "సరె, మీరు ౪-౫ దినాల తర్వాత రాండి. నాలోయేమైన సహాయమయ్యేటట్లుంటే చేస్తాను" అని సెలవిచ్చినారు. మళ్లీ తమకు జాబు వ్రాసుకొందును. ౨౫ రూపాయిలు నాఖర్చులనిమిత్తం మనిఆర్డరు చేయగలరు. [illegible] అమ్మగారికి నమస్కారాలు చెప్పగలరు.

ఇట్లు చిదంబరశాస్త్రి.

గోలకొండగ్రంథాలయము

శ్రీరామకృష్ణ పరమహంస

ఇది ౬౩ పుటల చిన్న పుస్తకము. ముఖపత్రమున శ్రీరామకృష్ణ పరమహంసుని చిత్రము గలదు. మంచి గ్లేజు కాగితములపై ముద్రితము. చిన్నకోట వేంకటరత్నశర్మచే ప్రకటింపబడినది. ప్రకాశకులు: వేంకట్రామ అండ్ కో. ఏలూరు. వారి బ్రాంచి సికింద్రాబాదులో గలదు. అక్కడ నీపుస్తకము దొరకును.

వివేకానందుని జీవితము చదివినవారు, వివేకానందుని యందుండి ఈశ్వరునివలె పనిచేసినట్టి శ్రీరామకృష్ణ పరమహంసగారి ఆత్మశక్తి యెట్టిదో తెలియును. అట్టి రామకృష్ణుని జీవితచరిత్రయు హిందువులందరికిని స్మరణీయము. శ్రీ రామకృష్ణుడు నేటి బూటకపు సాధువులు, సన్యాసులవలెగాక, మన ప్రాచీన తత్వజ్ఞులవలె భగవంతుని స్వయముగా చూచినవాడు. వివేకానందుడు బి. ఏ. చదువుచుండినపుడు, ఆకాలమున గొప్పగొప్ప మతశాస్త్రజ్ఞులను "మీరు భగవంతుని చూచినారా?" అని అడిగిరట. ఎవరివల్లను నేరుగా సమాధానము రాలేదు. ఒకనాడు రామకృష్ణునివద్దకు అతడు పోయి "అయ్యా, మీరు భగవంతుని చూచినారా?" అని అడుగగానే, రామకృష్ణుడు "ఆ! చూచినాను" అని నేరుగా జవాబిచ్చెనట. అట్టి రామకృష్ణుడు మనదేశములో జనులకు బోధించుటకు ఈ భగవత్తత్వము పనికిరాదని నిర్ణయించినాడు. ఏలనన, మన జనులు ఆకలితో అల్లాడుచున్నారు. వారికి అన్నరసము రుచించునేకాని భక్తిరసము [illegible] సౌఖ్యముల ననుభవించునప్పుడుగాని సామాన్యుడు భగవచ్చింతనమునకు అర్హుడుకాడు. ఇది రామకృష్ణుని సందేశము. రామకృష్ణుడు ఇస్లాం మతము, క్రైస్తవమతము అనుసరించిగూడ శిక్షణపొంది మత సామరస్యమునకు సరియైనమార్గము చూపినారు.

పద్మావతీ చరణ చారణ చక్రవర్తి

పుటలు. ౬౮ అన్నియు పద్యములు. ఫెదర్‌వెయిటు కాగితములు. ౪ సుందర చిత్రపటములు. చక్కని ఆకర్షణీయమగు గ్రంథ స్వరూపము. వెల ౫ అణాలు. ౫ అణాల స్టాంపులు పంపిననే దొరకును. కవి: శ్రీ శివశంకర శాస్త్రిగారు. ప్రకాశకులు: సాహితీసమితి, పిఠాపురము. దొరకుస్థలము: కళాఆఫీసు, పిఠాపురము.

ఈ పద్యరూపకమగు రూపకము రెండుమారులు కాకినాడలో ప్రదర్శింపబడెనని తెలుపబడుచున్నది. ఇందలి యితివృత్తము గీత గోవిందకర్తయగు జయదేవకవిని గురించినది. జయదేవకవిభార్య పద్మావతి. ఆమెచే జయదేవుడు, తాను పాటలు పాడునపుడు తదనుగుణ్యముగా నాట్యమాడించుచుండెనని గీత గోవిందమునుండియే విశదమగుచున్నది. జయదేవుడు తన భార్యను తన కావ్యములో మూడుమారులు పేర్కొని ధన్యుడైనాడు.

శ్లో॥ వాగ్దేవతా చరిత చిత్రితచిత్త సద్మా
పద్మావతీ చరణచారణ చక్రవర్తి
శ్రీవాసుదేవ రతికేళి కథాసమేతం
ఏతంకరోతి జయదేవకవిః ప్రబంధం.

ఈ శ్లోకములోని రెండవచరణమే కవికి బిరుదముగా [illegible] మూడు స్థలములలో పద్మావతి పేర్కొనబడెనో ఆ భాగములను [illegible] పఠనమందు చదువునప్పుడు రాష్ట్రీయము, [illegible] బహూకృతులిచ్చిరనియు శివశంకరశాస్త్రిగారు సపోషణము చేసి కావ్యమును వ్రాసినారు.

గీత గోవిందములోని రెండవ స్థలములో

"జయతి పద్మావతీ రమణ
జయదేవకవి భారతీ
భణిత మతిశాతం"

అనుదానికి పోల్చదగిన మిట్టు కలదు.

"జయతి జయదేవకవి భారతీ భూషితం
మానిని జన జనితశాతం"

జయదేవుడు ఉత్కళ దేశమందు పూరీ సమీపములో సముద్రతీరమందుండిన బిందుబిల్వమను గ్రామమందుండెనని

వర్ణితం జయదేవకేన
హరేరిదం ప్రణతేన
బిందు బిల్వ సముద్ర
సంభవ రోహిణీ రమణేన.

అని కవియే చెప్పుకొనెను. ఇతడు క్రీ. శ. ౧౧ వ శతాబ్దమందు వంగాలమును పాలించిన బల్లాలసేనుని కుమారుడగు లక్ష్మణసేనుని రాజాస్థానకవిగా నుండెను.

ఈ వైశిష్ట్యము ననుసరించి మన శివశంకర శాస్త్రిగారు నీరకావ్యరూపమున వ్రాసియుండిన బాగుండెడిది.

శ్రీ శివశంకరశాస్త్రిగారు సుప్రసిద్ధులు. వారిని కొత్తగా ఆంధ్ర పండితలోకమునకు పరిచయము చేయు నవసరముండదు. ఈ గ్రంథమందలి వారి శైలి చాల మృదువుగా, సులక్షణముగా, సులభగ్రాహ్యముగా, ఆనందదాయకముగా నున్నది. మంచి సంస్కృత పాండిత్యమున్నట్లు అందందు కనబడు ప్రయోగములే చాటుచున్నవి. ఇట్టియే పాలకవిత్వమని భావకవిత్వ వాదులందరికి మేము సంతోషముతో శిరసావహించి అభినందింతుము. భావము, భావమునకు తగినశైలి, శైలికితగిన కథ, కథకుతగిన సన్నివేశములు కవిగారు [illegible] పోషించినందులకు సర్వదా ప్రశంసనీయులు.

శ్రీమత్ వివేకానంద స్వామివారి జీవితము

ఇది ౬౪ పుటల చిన్న పుస్తకము. ముఖపత్రమున వివేకానందస్వామిచిత్రము గలదు. మంచి గ్లేజు కాగితములపై ముద్రితము. చిన్నకోట వేంకటరత్నశర్మచే శేకరించబడినది. ప్రకాశకులు:— వేంకట్రామా అండ్ కో, ఏలూరు. దీనివెల ఒకఅణా [illegible] మాత్రమే. సికింద్రాబాదులో వేంకట్రామా అండ్ కో బ్రాంచిలో దొరకును.

భారతజాతీయోద్యమము యొక్క పరమార్థమును, ఆ ఉద్యమజన్మకు పూర్వమే గ్రహించి, హిందూ వేదాంతము మానవులను సోమరిపోతులను చేయునదనెడు అపఖ్యాతిని పోగొట్టి, అమెరికా మున్నగు పాశ్చాత్యదేశములయందు హిందూమత విజయభేరి మ్రోగించి అక్కడ పూర్వము మన దేశములో ఆదిశంకరుడు పీఠముల నేర్పరచినవిధమున, వేదాంతవిజ్ఞాన కేంద్రములను స్థాపించిన మహనీయుడగు వివేకానందుని చరిత్ర మహోత్కృష్టమైనది. అది ఈ పుస్తకమందు అతిమనోహరముగ వర్ణించబడినది. మనవేదాంతము అలంబిదలమవదలి, [illegible] కాషాయవస్త్రములు కట్టుకొని పనిచేయక సోమరులయి కూర్చుండవలసినదని అందరికి బోధించుటలేదు. అట్లు బోధించుచున్నదని తలచుటలో మనమే పొరపడుచున్నామని వేదాంతమును మానవసౌఖ్యమునకుసాధనముగ నిరూపించిన మహనీయుడగు వివేకానందుని చరిత్రము ప్రతిహిందువేగాక, ఇతర మతస్థులును చదివి తీరదగినది.

పూర్వజన్మ వృత్తాంతము తెలిసిన శాంతిదేవి

గాంధిమహాత్ముని కలిసికొనుట

శాంతిదేవి పూర్వజన్మవృత్తాంతము తెలిసికొనగలిగినట్లు ప్రకటించినప్పటినుండి ప్రపంచమంతయు ఈ పూర్వజన్మ సిద్ధాంతరహస్యములను తెలిసికొనుటకై కుతూహలపడుచున్నది. మనదేశములో ఇట్టివిషయములనివరకెన్నడు నెరుగమా? గతవారములలో శ్రీరమణమహర్షి ఆశ్రమములో కొందరు తమపూర్వజన్మలో తామెవరముగనుంటిమో తెలిసికొనవలెనని కుతూహలులై మహర్షిగారిని ప్రశ్నించిరి కాని వారిట్టి ప్రశ్నలకు సరిగా సమాధానము చెప్పెడివారు కారు. ఒకడు మరణించినతర్వాత రెండేండ్లకు పునర్జన్మమెత్తునా అని అడుగగా, ఆ మహర్షి అవునవును "అంతేకాదు, అతడు మరణించి రెండేండ్లమాత్రమే అయినను ౨౦ ఏండ్లు, ౪౦ యేండ్లు, లేక ౬౦ ఏండ్లవయస్సుగలిగి యుండవచ్చును" అనిరి. అదెట్లుసాధ్యమగునని ప్రశ్నించగా, "కలలలో ఒకసెకండులో అంతెనుకపోయినట్లు చూచుటసాధ్యము గుటలేదా? ఈమానవజీవితముకూడ ఒకకలవంటిదే" యనిరి.

గాంధిగారిని కలుసుకొనుట

అట్టిశాంతిదేవి గతవారము ఢిల్లీకి తేబడెను. అక్కడసరోజినిదేవి, పండిట్ నెహ్రూ మున్నగువారలఎదుట ఆబాలిక గాంధిమహాత్మునికి పరిచయముచేయబడెను సేట్ జమ్నలాల్ బజాజ్, జయరాందాస్ దౌలత్ రాంగారును అడిగిన అనేకప్రశ్నలకు ఆబాలిక అలోచనలేకుండ జవాబులిచ్చెను. గాంధిగారు వందవాసములో ఆబాలికను వనతోకూడ నార్తాకురమ్మని పిలిచెను. ఆబాలిక చిరునవ్వునవ్వెను.

పూర్వజన్మ జ్ఞానముగల మరియొక బాలిక

ఇది ఇట్లుండ, ఇంతలో ఇట్లే పూర్వజన్మజ్ఞానముగల మరియొకబాలిక వృత్తాంతము "[illegible]" పత్రికలో ప్రకటింపబడినది. ఆబాలిక షాజహానపురమందలి బాలిక. షాజహానపురములో సబ్జికోర్టు గేట్ రోడ్డునందు ఉమేశ చంద్రదత్తుమాథుర్ అను అయన ఈవార్తను ప్రకటించినాడు. అబాలికకు ఇప్పుడు ౪ ఏండ్లు. అబాలికపేరు భగవతి. కాని అబాలికను ఆపేరు ఇష్టముగలేదు. ఏమా ఈపేరు ఇష్టములేకున్నది అని అనుమానముతో విచారించప్రారంభించగా, అబాలికనుండి పూర్వజన్మవృత్తాంతము తెలుసుకొనగలిగెను ఏమన, పూర్వజన్మయందు ఆబాలికపేరు శాంతిదేవియట. అబాలియొక్క పూర్వజన్మపుఅత్తగారిల్లు షాజహానగరమునకు సమీపమున [illegible] అను గ్రామములోనున్నదట. అప్పుడు శాంతిదేవి మరణించినప్పటికి ఆమెకు ఇరువురుకొడుకులును, ఒకకూతురును ఉండిరట.

భగవతిని [illegible] తీసికొనిపోగా, అక్కడ అబాలిక తనపూర్వజన్మపు అత్తగారింటిని గుర్తుపట్టి సంతోషముతో అయింటిని ప్రవేశించెనట. తనపూర్వజన్మపుకూతురిని గుర్తుపట్టి పిలిచెను. ఇప్పుడాగంగావతి షాజహానగరములోనే ఒకబాలికలపడిలో ఉపాధ్యాయుని. తనఇరువురుకొడుకులనుగూడ గుర్తుపట్టెను. ఒకకొడుకు [illegible] ౨౨ ఏండ్లవయస్సు. ఆతడిప్పుడు [illegible] ఆఫీసుకార్యాలయములో పనిచేయుచున్నాడు. ఇంకొకడుకు [illegible] ఇతడిక రైల్వేఉద్యోగము.

[illegible] చెప్పినమాటలసత్యమును [illegible] చుకొనుటకై ఎన్నిన్నియో ప్రశ్నలు వేయబడెను. అబాలిక అన్నిటికిసరియైన [illegible] సమాధానములనొసంగెను. అబాలిక తన పూర్వజన్మలో బంధువులపేర్లు, చెప్పుటయేగా[illegible]

స్థానిక వార్తలు

ప్లేగు వ్యాధి

హైదరాబాదు నగరములోని ౨౭ బజారులలో ప్లేగువ్యాధి వ్యాపించియున్నదని ప్రభుత్వ ప్రచురణ శాఖాధికారులు ప్రకటించినారు.

ఆర్యసమాజ వార్షికోత్సవము

హైదరాబాదునగర ఆర్యసమాజపు ౪౭వ వార్షికోత్సవము ౧౫వ నుండి ౧౭వ ఏప్రిలు ౧౯౩౬ వరకు [౧౧ నుండి ౧౩ ఖుర్దాదు ౧౩౪౫ ఫ. వరకు] దేవీదీనుతోటలో జరుపబడును. ౧౭వ ఏప్రిలు [౧౩ ఖుర్దాదు] నాడు సాయంత్రము ౫ం॥ లకు ఊరేగింపు జరుగును. ౧౬వ తేదిన సర్వమత సమ్మేళనము జరుగగలదు. దీని ఈక్రిందివారు అహ్వానింపబడి యున్నారు

[౧] ముంతెజిము-దీందారు సంఘము, ఆసిఫునగర్.

[౨] సెక్రటరీ-అహమదియా సంఘము.

[౩] సనాతనధర్మసభ, బేగంబజార.

[౪] జీవరక్షా ప్రచారకమండలి.

[౫] సాహెబ్ సాహెబ్ సాదిరి.

సర్వమత సమ్మేళనము గురించిన కార్యక్రమము త్వరలో ప్రకటింపబడును. ప్రయత్నములు ఉత్సాహముతో జరుగుచున్నవి. ఇట్లని ఆర్యసమాజ కార్యనిర్వాహకాధ్యక్షుడగు పండిత వినాయకరావు విద్యాలంకార, బారిస్టరుగారు వ్రాయుచున్నారు

రైల్వేఏజంటుకు సన్మానపత్రము

ఉద్యోగము వదలుచున్న రైల్వే ఏజంటు మాస్టనుగారికి రైల్వే ఉద్యోగులు విందుచేసి సన్మానపత్రము ఒసగిరి.

విదేశసంచారి ఇండియా క్రికెట్టు జట్టులో హాదీగారికి గౌరవము

యస్.యం.హాదీ [షాలిభటాదికారి, హైదరాబాదు] గారు ఇంగ్లాండునకు వెళ్లుచున్న ఇండియా క్రికెటు సంఘమునకు కోశాధ్యక్షులుగా నియోగింపబడినందున, అక్రికెటు సంఘమునకధ్యక్షుడగు భూపాలు నవాబుగారి పిలుపుపైన భూపాలువెళ్లినారు. ౨౮వ ఏప్రిలునాడు వారుబొంబాయినుండి ఇంగ్లాండుకువెళ్లెదరు. వీరపనినిఇచ్చుటవారి మదద్గారగు అలీయూసారజంగా గప్పగించుకొనినారు

ప్రతాపగిర్జీగారివజ్రముపోయినది

రాజా ప్రతాపగిర్జీగారు రైలులో వికారాబాదు వెళ్ళుచుండగా లింగంపల్లిస్టేషనులోవారికి తమఉంగరములోని వజ్రము కనుపడలేదు. వారు వెంటనే రైల్వేపోలీసువారికిని, తమ కార్యదర్శికిని తంతివార్తపంపి హైదరాబాదు స్టేషనులోపడిపోయినదేమో పరిశీలించమనిరి. కాని దొరకలేదు. దీనివెల ౨౫ వేల రూపాయలట! దీనిని కనుగొనినవారికి వేయిరూపాయలబహుమాన మిచ్చెదమని ప్రకటింపబడినది.

ఇంగ్లీషు టప్పా చీట్ల వెల

౧వ ఏప్రిలు ౧౯౩౬నుండి టప్పాచార్జి ఈక్రింది విధముగా నుండును.

ఉత్తరము ౧ తులమువరకు ఒక అణా

" " " మించినప్రతి } అర
తులములోపల } అణా

రిజస్టరైనపత్రికలు ౧౦తులములవరకు పావుఅణా

అంతకుమించి ౨౦ తులములవరకు అరఅణా

" ప్రతి ౨౦ తులములకు .

౩౧ మార్చికి ముందు టప్పాలోపడినవానికి ఈనియమములు వర్తింపవు.

శాసనసభకు వకీళ్ల ఎనిక

కొండా వేంకటరంగారెడ్డి గారికి నల్లగొండ వకీళ్లు మాటయిచ్చుట

రాబోవు శాసనసభ ఎన్నికలకు న్యాయవాదులపక్షమున అభ్యర్థులుగానున్న శ్రీయుత వేంకటరంగారెడ్డిగారు, వారితోపాటు శ్రీయుతులు మాడపాటి హనుమంతరావుపంతులు, బూర్గుల రామకృష్ణారావు, సురవరముప్రతాపరెడ్డి, మందుముల రామచంద్రరావుగార్లు. ౩౦వ ఆర్దిబెహెష్టు ౧౩౪౫ఫ. శుక్రవారమునాడు ఉదయము [౮] గంటలకు హైదరాబాదునుండి బయలుదేరి నల్లగొండజిల్లాకు బోయి అక్కడి వకీళ్లతోకలిసి వారిసానుభూతి పొందుటకువెళ్లియుండిరి ఈజిల్లాలోచేరిన తాలూకాలలోని న్యాయవాది మహాశయులు నల్లగొండకు ఆహ్వానింపబడి యుండిరి, స్థానిక వకీళ్లతోను, తాలూకాలలోని న్యాయవాదులతోను, శ్రీయుత వేంకటరంగారెడ్డిగారు అభ్యర్థిత్వము గురించి సంప్రతింపుచేయగా, వారందరు ఏకముగా తమ సంపూర్ణసానుభూతినివెలిబుచ్చిరి.

ఇదేసందర్భములో, అన్ని తాలూకాలనుండి విచ్చేసిన న్యాయవాద ప్రముఖులును, నల్లగొండ సా[illegible] న్యాయవా[illegible]ము [illegible] దరు: తర హాశయులను [illegible] చించి [illegible] గొండ [illegible] ంచు [illegible] యి తీర్మానించుకొ[illegible] హైదరాబాదును [illegible] వెళ్లి [illegible] మును [illegible] గంట [illegible] హైదరాబాదుకు వచ్చిరి.

[illegible] క వారిండ్లనుగూడ జ్ఞాపకగ్గానె.

ఇప్పుడు అబాలిక అహీర్ వంశమునందు పుట్టినందుకు ఏడ్చుచున్నది. ఇప్పటితల్లిదండ్రులతో ఉండుటకు ఇష్టపడుటలేదు. పలుమారులు తనపూర్వజన్మయందలి పుత్రులను చూచుటకై మా[illegible]. [illegible] శాంతిదేవి మరణించినది ౧౯౨౯ [illegible] సంవత్సరములో [illegible]

కన్యా పునర్వివాహము

[illegible] దగువారి [illegible] మెట్లు [illegible] వివాహముయొక్క [illegible] తెలియని [illegible] ఈ వివాహము [illegible] మెట్టు [illegible] గ్రామవాస్తవ్యులు [illegible] కుమారు పద్దయ్యగారి సోదరి [illegible] బాలిక జనమ్మయను వసుంధరాదేవికిన్ని, త్రిపురనేని గ్రామములోని [illegible] వందిగామ తాలూకా పీరులపాటి గ్రామవాస్తవ్యులు సూర్యదేవర కృష్ణయ్య చౌదరి [illegible] పీరులపాటి గ్రామమునందు తా. ౨౫-౩-౩౬ రోజున సాంఘిక సంస్కరణము చెందు సంశ్లేషరములనుండి పలుత్రేమలకోర్చి [illegible] న రాయన్నపేట గ్రామవాస్తవ్యులగు పెడిసెట్టి హనుమయ్య చౌదరిగారి ఆధిపత్యముతో [illegible] ఆంధ్ర ప్రముఖులగు కవిరాజ త్రిపురనేని రామస్వామి చౌదరి, మాగంటి అన్నపూర్ణాదేవి జనకులగు కలగర రామస్వామి చౌదరి, [illegible] మూరు శ్రీమతి వాశిరెడ్డి హనుమాయమ్మ, [illegible] రాష్ట్రికమ్మవారగు చావా బుచ్చయ్యచౌదరి చిరుమామిళ్ల అమరయ్య చౌదరి, బోడేపూడి [illegible] శరభయ్యచౌదరి, ఎంగానరసయ్యచౌదరి, కర్నాటి కోటారెడ్డి, పయిడిపల్లి లింగయ్యచౌదరి, పాటిబండ్ల రఘుపతిరావు, వైరా డాక్టరు రంగయ్య, అదిరాజు సుబ్బారావు మొదలగు ప్రముఖులు [illegible] అయ్యదేవర కాళేశ్వరరావు, అరిగెపూడి రామనాథచౌదరి, పంకిపరామచంద్రచౌదరి గార్లసందేశములతో త్రిపురనేని రామస్వామి చౌదరిగారిచే సంస్కరించి వ్రాయబడిన [illegible] వాహవిధి ననుసరించి స్వసంఘపౌరోహిత్యులగు కనకమేడల బుచ్చయ్య చౌదరిగారి [illegible] రోహిత్యముతో వుదయము ౯౦. ౧౦ లకు [illegible] న్నివందల కమ్మ సభికుల సమావేశసముఖము జయప్రదముగా వివాహముజరిగినది. ఇట్టి స్త్రీపునర్వివాహమును ఖమ్మంమెట్టు తాలూకాలోని ఏలంధ్రమహాసభ అహ్వానసంఘ [illegible] కార్యదర్శులు మొదలగు [illegible] స్యమున జరుగకపోయెననియో, లేక [illegible] నేతలగు కమ్మవారిలో నింతటిఘనమైన సంస్కరణజరిగెగపోయని విరోధులు అనుమానిం[illegible] నిజము తెలిసిము పాఠకులకుతెలియనిమున్నది. ఇదివరకు ఆగడ [illegible] వృగారి (ఆంధ్రమహాసభ అహ్వానసంఘాధ్యక్షుడు) అధ్యక్షత క్రిందట [illegible] జరిగిన వితంతుబాలికా వివాహము [illegible] లకు తెలియవలెను [illegible] అమిక్కలి ప్రముఖసభికులతో జరిగినవిధానంగత ప్రకటనలు [illegible] ఎట్టివివాహము ఎట్లు జరిగెనో తెలియక నాకు విచారమెందు [illegible] ము సుకొని మాకమ్మకులమునందు ఇట్టి [illegible] వివాహముయొక్క సంగతి [illegible] యిట్టి వివాహములు జరుగగల్గుటకు యీ పెద్దల ప్రోత్సాహ నిజమైనసంగతి [illegible] విచారించుచున్నా ఇట్టివివాహములకు స్వప్రోత్సాహపౌరోహిత్యము చేసియే చేయించి [illegible] కమ్మనాడిమిలమ [illegible] వివాహము విపులముగా తెలియజేసి [illegible] వివాహము అహ్వానసభ్యులకు [illegible] స్వల్పకు తేనీరుతో ఫలహారములు, తదుపరి [illegible] ముతో ఓడు చేయబడెను.

పాయపల్లి వెంకటేశ్వరరావు [illegible]

[illegible]

నల్లగొండ మహిళా సమాజము స్థాపన

(విలేఖరి)

నల్లగొండజిల్లాలోని స్త్రీలయందు విద్యావ్యాప్తియు, విద్యాభిరుచి మొదలగునవి పెంపొందించి, వారి యభివృద్ధికై ప్రయత్నించుటకు నైసంఘము 3-౪-36న శుక్రవారము నాడు స్థాపింపబడినది. ఉదయిక పగలు సుమారు ౪ గంటలకు రామగిరిలోని శ్రీయుత పులిజాల వేంకటరంగారావుగారి నూతన భవనమున సమావేశపరుపబడిన ది ౩౦మంది స్త్రీలు, పిల్లలు దానిలో పాల్గొనిరి. హైదరాబాదునుండి అనుభవజ్ఞురాండ్రగు కొందరు సోదరీమణులను తెచ్చి సభను నిర్విఘ్నముగా కొనసాగించిరి.

ప్రార్థనయైన తరువాత, శ్రీమతి వడింపల్లి సుందరమ్మగారు సోదరీసమాజములను, వాని యుద్దేశములను గురించి విపులముగా వివరించిరి. తరువాత శ్రీమతి, సీతాకుమారిగారు, నల్లగొండలో ఎందుకొరకు యీ సమాజమును స్థాపించుచున్నారో తెలుపుచు, మననిజాంరాష్ట్రములో పురుషులకే విద్య చాల తక్కువనియు, అందును స్త్రీలకు మిక్కిలి తక్కువనియు, నల్లగొండ జిల్లావంటి స్థలములో స్త్రీలకు ఒక హైస్కూలైనను లేకపోవుట చాల లోపమనియు, కాన యిటువంటి సమాజముల ద్వారా స్త్రీలలో కొంతవరకు విద్యాభివృద్ధి కలిగించుటకు సాధ్యమనియును చెప్పిరి. ఈసందర్భమున నగరమునుండి వచ్చిన శ్రీమతులు బూర్గుల అనంతలక్ష్మీబాయిగారును, మా. మాణిక్యమ్మగారును సభాకార్యములలో పాల్గొనిరి. కృతజ్ఞతా వందనముల తరువాత మంగళముతో సభ ముగింపు చేసెను.

ఈసమాజమునకు యీ క్రిందివారు కార్యనిర్వాహక సభ్యురాండ్రుగా ఎన్నుకొనబడిరి.

శ్రీమతి. వెదిరె లక్ష్మీనరసమ్మగారు అధ్యక్షురాలు.
,, పులిజాల విమలాబాయిగారు ఉపాధ్యక్షురాలు.
,, కోయిలపల్లి అండాళమ్మగారు కార్యదర్శిని.
,, మేరెడ్డి పద్మాబాయిగారు సహాయ కార్యదర్శిని.

ఆలోచనాసభ్యురాండ్రు

శ్రీమతి, ఊటుకూరి రుక్మిణమ్మగారు
,, జైన సుభద్రమ్మగారు
,, గోవర్ధనం లక్ష్మీనరసమ్మగారు
,, పుష్టా రంగనాయకమ్మగారు
,, కందాళ పిరాట్టమ్మగారు

నగరమునుండియు [illegible] నుండియు వచ్చినవారందరికిని భోజనాదిసౌకర్యములు తృప్తికరముగ స్థానికమహాశయుల వలన యేర్పాటు చేయబడినవి. నల్లగొండయందలి ఆంధ్రసోదరీమణులలో ప్రబోధము జరుపు యత్నములో బహుశః ఇదియే మొదటిది!

కామశాంతికి చెప్పుదెబ్బ

తెంగాలురాష్ట్రములో ఒరంపూరునుండి నిష్పక్షపాతమగు న్యాయము నగూర్చిన ఒక వార్త వచ్చినది. ఒకహిందూబాలిక పట్టణమునుండి ఇంటికిపోవుచుండ ౧౦ చాంద్‌పురము నుసల్మానీయ యువకుడొకడు ఆమెను అడ్డగించి మానభంగము చేయయత్నించెను. ఈసంగతి ఆగ్రామపుపెద్దయగు మహమ్మదీయునికి తెలిసెను. ఆగ్రామములో మహమ్మదీయులే ఎక్కువ. ఆగ్రామముపెద్ద వెంటనే గ్రామస్థులనుపిలిచి సభజేసి, దోషిని ఆబాలికఎదుట చెప్పుతో కొట్టించెను. మహమ్మదీయయువకుడు క్షమాపణగోరెను. బాలికక్షమించినపిమ్మట అతడు వదలివేయబడెను. ఈవిషయమై మరలఎట్టి అల్లరిగాని జరుగలేదు గ్రామపెద్ద సకాలమున కులభేదకృతమగు పక్షపాతములేక న్యాయదృష్టికి తగినచర్య గైకొనుటవలన ఆగ్రామములో అందరికిని ఆట్లె న్యాయముగ వర్తించవలెనను ఉత్సాహము కలిగినది.

బాన్సువాడాలో పెళ్లిపండుగచే జాతర మిందుకు జరుగుట

ఇది నిజామాబాదు జిల్లాలోనిది. ఇచ్చట తెల్లముధర తగ్గినది. చాలసరకు పడియున్నది పోతిమ్మలిక్కి బాగుగ లేదు. ఇచ్చటిజాతర పెళ్లిపండుగమూలమునను ఇతర కారణములవలనను [illegible] జరుగును.

కొష్టగిపద్ద మోటారుబస్సు బోర్లపడుట

రాయచూరుజిల్లాలోని కష్టగినుండి-సింధనూరు పోవుచుండిన మోటారుబస్సు కష్టగికి ౩ మైళ్లదూరమున బోర్లపడినది. రెండుమందికి గాయములు నష్టమైనవి, ప్రాణ అపాయము కలుగలేదు.

ఈజిల్లాలోని గంగావతికి సదరు నాజము సా॥ కొత్వాలి, హోలిమ్ను గారు కౌరావచ్చి పరిశీలన సల్పిరి.

వరంగల్లులో క్రొత్త తివాసీల కార్ఖానా

ఇచ్చటి కాలేజి ప్రొఫెసరు అబ్దుల్ అజీజుగారి మరదలును వంటయింటిలో బట్టలకునిప్పంటుకొని కాలెను. వైద్యశాలలో చనిపోయినది.

ఇచ్చట సర్కారువారొక తివాసీల కార్ఖానా పరిశోధము సంవత్సరముకొరకు తెరచినారు.

నిజాం ఆయుర్వేద మెడికల్ కాలేజి

ఈకాలేజిపక్షమున ఇటీవలజరుపబడిన మొదటిసంవత్సర పరీక్ష పూర్తయినది. దానిఫలితము మూడుదినములలో వెలువడగలవు తరువాత ఎండకాలపు సెలవు లియ్యబడును తరువాత క్రొత్తతరగతి విద్యార్థులు చేర్చుకొనబడుదురు.

[ముషీరదక్కన్]

శాస్త్రిగారు— సోమయాజులుగారు, మావారో? సబ్బు, సీసాల్లలోకూడా బహుమానాలు ఎంపుచున్నారు

సోమ — [illegible] సబ్బుయేది చూడని.

శాస్త్రి — యిదిగో

సోమ:— యిదా, యింకేం, జగత్ప్రసిద్ధిగన బ్రాహ్మడికి జంధ్యం పెండుకన్నట్లు, యీ చాలను చీబీ సబ్బును దానిఫలితాన్ని ఎరుగనివారెవ్వరు!

శాస్త్రి—అయితే, మీరిదివరకు వాండు చీబీ వాడేరా

సోమ.—నేనుచిరకాలము నుంచివాండు చీబినే, దీన్నే వాడుతున్నాను.

శాస్త్రి —అయితే, మీకేమైనా బహుమతి వచ్చిందా?

సోమ:— ఆహా మూడుసార్లు వజవజ మా పాయిలనోట్లు, రెండుసార్లు నూరురూపాయిల నోట్లువచ్చాయి

శాస్త్రి—అయితే, పెట్టను చింపేటప్పుడు జాగ్రత్తగా చించాలి.

సోమ.— నిజమేనండి లేకపోతే, ప్రయింటునోటు పాడైపోతుంది

గోలకొండపత్రిక

ధాత నామ సం॥ చైత్ర శు॥ ౧౫



సోమవారము

మన ఉద్దూ విధానము

౨

"నేను మన విద్యావిధానములో నుండు గొప్పలోపమేమని మీరు తలచెదరని యన్న మీరు అడిగినచో, నేను సమాధానమునకై తడవుకోవకుండ వెంటనే విద్యార్థియొక్క మాతృభాష కాని ఒకభాషను చదువు నేర్పుటకు ప్రధానభాషగా ఉపయోగించుటయే అని జవాబీయగలవాడనై యుందును. పరభాషలో పాండిత్యము—పరభాషయందు విద్యార్థియొక్క మాతృభాషయందే వాభాగము, మరేదియుకాదు—ఆ పరభాషా పాండిత్యమే విద్యయొక్క ప్రధానోద్దేశ్యమనియు, అదియే విద్యనేర్చినవారికి గుర్తనియు భారతీయయువకులు తలచునట్లు చేయబడుచున్నారు. బాలురమనస్సులు జ్ఞానగ్రహణకు సర్వసంసిద్ధముగ నుండుసమయమున పరభాష నేర్చుకొనవలసినభారము ఆమనస్సులపై త్రోయబడుచుండుటవలన కలుగు వృథామానసికశక్తి వ్యయము, లేతమనస్సులకు రెండింతలశ్రమ ఇంతింతయుని చెప్పజాలము. దీనిచేకలిగెడినష్టమును ఎవ్వరికిగాని పూర్తి చేయుట అసాధ్యము. విషయగ్రహణమును అత్యుత్తమముగా చేయగలిగిన వయస్సులో ఎంత త్వరగా నేర్చుకొందురో అంత త్వరగా, మరెన్నమును పొలుగు విషయములను నేర్చుకొనజాలరు. అట్టివయస్సులోనే నేటిమన విధానముప్రకారము విద్యార్థులకును వారిలు పంపోదా [illegible] ల్గావమునకును మధ్య పరభాషఅడ్డముగనుంచు[illegible]చున్నది...... పలువురికి పరభాషలో నేర్పబడు విషయములు, అవిగాక మాతృభాషలలో నేర్పబడినచో ఎంత మంచిగా అర్థమగునో అంతిమంచిగా, అవిధమున అర్థము కొగలవాఅని సందేహము. ఎట్లైనను వారలను అంతేసులభముగా అర్థము కొనదనుమాట నమ్మకము. పరభాషను నేర్చుకొనుటకై పదినలనివ[illegible]మనసే [illegible]ము చేటతెల్లము చేయుచున్నది....... విశ్వవిద్యాపీఠములందుసరభాషలో మాత్రమే విద్యాదానము చేయబడుచుండు సంకేతమున మన స్సుకు మాటునన [illegible] పాండిత్యమబడెదరు, అందువల్లనే భారతీయ [illegible] విషయములు యుక్తిలో [illegible] [illegible]

విద్యాలయములు [illegible] యున్న పునర్నిర్మాణకార్యములో అగ్రస్థానమియ్యుటకు కోరెదము"

ఇవి రైట్ ఆనరబిల్ నవాబ్ సర్ అక్బర్ హైదరీ హైదర్ నవాజ్ జంగ్ బహదర్‌గారు ౧౯౩౫లో పంజాబు విశ్వవిద్యాపీఠ పట్టభద్రులసమ్మేళనోత్సవ సందర్భమున ఉపన్యసించుచు చెప్పిన మాటలు. ఈఅభిప్రాయములో పీరితో ఏకీభవించజాలని వారెవరుగాని ఉండరు. అట్టిస్వాంగీకరణీయములైనట్టి మాటలనుమాపస్సులోనుంచుకొని, ఇటీవల ఢిల్లీలో నవాబుగారే ఇచ్చిన బ్రాడ్‌కాస్టు ఉపన్యాసమునందు ఈరాష్ట్రములో పరభాషలు మాతృభాషగాగల వారెంతెంతమంది అనువిషయమును స్పష్టము చేయుచు చెప్పిన అంకెలనుగూర్చి ఆలోచించినచో——౧౦౦ తరగతులనుండి విశ్వవిద్యాపీఠవిద్యాంతమువరకు కూడ అత్యధికసంఖ్యాకులకు (నూటికి ౮౫ మందికి) వారి మాతృభాషకాని పరభాషలోనే విద్యనేర్పు ఏర్పాటును ఇంతకాలముగా రైట్ ఆనరబిల్ నవాబుగారు ఎట్లు సహించి ఊరకుండిరాఅని ఆశ్చర్యము కలుగకపోదు. కొంతకాలముక్రింద ఉస్మానియా విశ్వవిద్యాపీఠకళాశాలయొక్క ప్రిన్సుపాలుగారు ఉర్దూ మాతృభాషకానివారికే ఉర్దూలో గొప్పమార్కులు వచ్చుచున్నవి కనుక వారలకు ఉర్దూ కష్టమని ఒప్పుకొనవీలులేదుఅని ఒకమాట జారవిడిచియుండిరి. అప్పుడు ఆప్రిన్సుపాలుగారు అట్లు తలచుటయందుగల లోపమును మేము వివరించియుంటిమి. ఇప్పుడు నాలుగు సంచికలక్రింద (సంచిక ౨౬-సంపుటము ౧౧) మేము ప్రకటించియుండిన ఉస్మానియా విద్యాపీఠపు ౧౯౪౪సంవత్సరపు వేదికవలన ఉర్దూ మాతృభాష కానివారలకు ఈవిద్యాపీఠ పరీక్షల ఫలితములు ఎంత నిరుత్సాహకరములో వారకులకు తేటపడియున్నది. కాని సర్ అక్బర్‌గారి ౧౯౩౫ సంవత్సరపు సూక్తులు "రూంచాం" తప్పనుండ అనుభవమునకు వచ్చినవి. చాలమట్టుకు ఈకారణముచేతనే అయి యుండవచ్చును, ఉర్దూ మాతృభాష కానివారలు ఉర్దూవిధానములో చేరి మాతృభాషలకు పోషణ మునగు విధానముగల ఆంధ్ర జాంకాలేజిలో ఎంతయెక్కువగా కనుపడు మన్నారో, ఉస్మానియా విశ్వవిద్యాపీఠకళాశాలలో బాదాపు అంతతక్కువగా కనబడుచుండునవి. ఈతోచనీయములగు అనుభవములమధ్య, ఇంకను నేటిమన "ఉర్దూవిధానము" నే పట్టుకొని ప్రాకులాడుచుండుట సవ్యముగాలేదు.

వక్కీళ్ల శాస్త్ర సంఘము

వక్కీళ్లయందు ఏకమత్యము కలిగించుటకును, వృత్తివిషయమున గౌరవము పెంపొందించుటకును, ఒక వక్కీళ్ల సంఘము స్థాపించబడినది. [illegible] [illegible] [illegible] [illegible]

పరుగు పోటీలో ౧౦ ఏండ్ల బాలికకు ప్రథమ బహుమతి

గజానన వ్యాయామశాల (పచ్చబౌవి, హైదరాబాదు)

అర్ధసంవత్సరపోటీలు

సంవత్సరాదిరోజు ఈ సంస్థలో వ్యాయామము చేయువారికొరకు పరుగు, దండాలు, బైఠకు, కర్రసాము మొదలగువాటియందు పోటీలు ఏర్పాటుచేయబడెను. బాలబాలికల వయస్సును బట్టి ౧౨ సంవత్సరములకులోనివారలకు, ౧౬ సంవత్సరములకు లోనివారలకు ౧౬ సంవత్సరములకు మించినవారలకొరకు వేరువేరే పోటీలు ఏర్పాటుచేయబడెను. గెలిచినవారికి బహుమానములు గొప్ప స్థానికసాహుకారులగు శ్రీయుత [illegible]దినాథుగారిచే పంచిపెట్టబడెను. స్థానిక మహాశయులందరు విచ్చేసి సంస్థను ప్రోత్సహించిరి. కళావతియను పదిసంవత్సరముల బాలిక పరుగుయందు మొదటిబహుమానము బడయుట ప్రశంసనీయము.

కాశ్మీరమునకు వాలాషాగారి ప్రయాణము

వాలాషా నవాబ్ మొఅజ్జంజాహ్ బహదరుగారు ఢిల్లీనుండి ౧౭ ఏప్రిలునాడు భార్యాసహితముగా కాశ్మీరదేశమున విహరించుటకై వెళ్లెదరు

నిజాంప్రభువుగారి భావౌన్నత్యము

మ. ఘ. వ. ప్రభువుగారు ఢిల్లీలోనుండగా ఒకనాడు ఖాజాహసన్ నిజామీ అనువారు సంగీతసభ నేర్పాటుచేసి శ్రీవారి నాహ్వానించిరి. కాని [illegible] మూడవఖలీఫా చనిపోయినదినమగుటవలన ప్రభువుగారు ఆయాహ్వానమును నిరాకరించిరి.

౯, ౧౦ మొహర్రము తారీఖులలో మ. ఘ. వ. ప్రభువుగారు సంచుమహల్లా భవనమునకును, సాలార్జంగు బహద్దరుగారి భవనమునకును వెళ్లిరి. ౧౦ మొహరమునాడు అచ్చటజరిగిన మతబోధలను విని తమసంతోషమును తెలిపిరి.

సికింద్రాబాదులో దొంగతనము

సికింద్రాబాదులోని రెండుఇండ్లలో యజమానులు తాళమువేసి వెళ్లినసమయమును గ్రహించి, ఎవరోవానిని పగులగొట్టి రెండుమూడువేల రూపాయిల విలువగల నగలను అపహరించిరి.

కీ. శే. బ్రిజ్‌మోహన్లాలుగారు

ఘోషామహల్లోని నాల్గవవ్యాయామశాలయ గు వీరు ౩౧ ఆర్ధిబెహస్తునాడు ౮-౫ దినములు వ్యాధిగ్రస్తులుగానుండి మరణించిరి.

రేడియో కార్యాలయము

ఇచ్చట ప్రతిదినము, ఇతర కార్యక్రమముతో పవిత్రమగు ఖురాను పఠనము జరుగుచున్నది. మొహర్రము దినములలో ప్రతిదినము రెండుసార్లిది జరుగుచుండెను.

సికింద్రాబాదులో అల జడి

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

గవర్నరైన ఆంధ్రుడు

[illegible] గవర్నరైనారు. [illegible] [illegible] [illegible] అం[illegible] [illegible] హైకోర్టు జడ్జిగా [illegible] ౧౯[illegible] తేదినుండి [illegible] పెలలకు [illegible] ఇండియా మంత్రిగారు [illegible] రాష్ట్రములో రాఘవేంద్రరావుగారు తాత్కాలికముగ పనిచేయుటకు సార్వభౌముడు అంగీకరించినాడు.

కట్టమంచి రామలింగారెడ్డిగారి విజయము

ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షపదవికి ఎన్నికలుజరిగినవి. పోటీచేసినవారిలో శ్రీయుతు తిరుమలరావు కోటవెంకట సుబ్బారావుగారు ను మా ను కొ ని రి. ఎ గి లి న వారిలో రామలింగారెడ్డిగారికి ౪౦ ఓట్లును, వేపారామేశంగారికి ౨౫ ఓట్లును వచ్చుటచే రామలింగారెడ్డిగారు ఎన్నుకొనబడినట్లు ప్రకటించబడిరి.

ప్రాణాయామశక్తితో అతివేగములోనున్న మోటరునాపుట

రాంచీలో జె.పి. సింహాగారికి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్‌పని. వారు చక్కగా ప్రాణాయామము చేయగలవారు. ఆశక్తితో వారు అత్యద్భుత ప్రదర్శనములను కొన్నింటిని చేయగల్గిరి. డిప్యూటి మేజస్ట్రేటుఅగు మెక్నీల్‌గారిచే నడుపబడుచుండిన కారు మహావేగముతో ఏటువాలునదిగుచుండ, అట్టిసమయమున సింహాగారు ప్రాణాయామముపట్టి తన మెడను ఆమోటారుయొక్క ఒకచక్రమునకు అడ్డముగ నుంచగానే ఆమోటారు ఆగిపోయెను. అంతేగాక పండ్లలో ఒకపుగ్గ మనుష్యులోకనిచేత [illegible]తో ఉన్న సైకిలును ఇట్టి ప్రాణాయామశక్తితో ఎత్తగలిగిరి.

కాశ్మీరశాసనసభలో ప్రభుత్వోద్యోగుల లంచగొండితనమును గూర్చిచర్చ

కాశ్మీరశాసనసభలో జయలాల్ నాం. అర్జుణ్ అనుఅయన "ప్రభుత్వోద్యోగుల లంచగొండితనము నాపుటకై శాసనము" (చిత్తు) ను ప్రతిపాదించి, [illegible] ప్రజలు బుద్ధిపూర్వకముగా సంతోషముతో యిచ్చుటలేదనియు, అధికారులు బలాత్కారము చేయుటవలననే, [illegible] ఇవ్వబడుచున్నవనియు, [illegible] ఒకఅధికారి స్త్రీలను [illegible] [illegible] [illegible]

గతించిన మొదటిభార్య రెండవభార్యకు దర్శనమిచ్చుట

నారికేళ సమీపమున వింగూరులో బొబ్బ కమలనిరంజన భట్టాచార్య అను నాతడు మొదటి భార్యయగు ప్రమీల గతించినతర్వాత రెండవ పెండ్లి చేసికొనెను. రెండవభార్య కాపురము చేయుచుండగా ఒక నాడు ఇంటిలోని మగవారందరు తమతమపనులపై వెలుపలకు వెళ్లియున్న సమయములో, ఇంటిలోని ఆడువారలందరును మైమరచి నిద్రించుచున్నప్పుడు ఆరెండవ భార్య వంటయింటి తలుపువద్ద ఎవరో కూర్చుండియున్నట్లు చూచెను. "ఎవరమ్మా మీరు" అని యడుగ, ఆమె "నా పేరు ప్రమీల. మాపుట్టిల్లు సోహాజూర [ప్రమీల తండ్రిగారిఊరే.] ఒక రెండు నిమిషములు ఇక్కడ కూర్చొనుము. నేను నీకు ఒకటి రెండుమాటలు చెప్పవలసియున్నది." అని అడిగెను. ఆరెండవభార్య కూర్చున్న తర్వాత ఆక్రొత్తవ్యక్తి ఏవో కొన్ని మాటలు యింటివిషయములనుగూర్చి చెప్పి. ఒక ఇనుపఉంగరము నిచ్చెను.

ఒక అయిదు నిమిషముల తర్వాత భట్టాచార్య గారి రెండవభార్య అత్తగారిని పిలిచి చూపించ బోయెను. కాని పిలువగానే ప్రమీలస్వరూపము అదృశ్యమయ్యెను. ఇంటిలోనివారందరు మేల్కొని వెదకిరి. ఆనూతనవ్యక్తి కూర్చుండిన చోటు నేలపై కుంకుమబొట్టున్నూ, దానికి కొంతదూరములో కాలిఅడుగుల ముద్రయు దప్ప మరి యేమియు కనపడలేదు. ఊరంతయు ఈచిత్రమేమా యని ఆశ్చర్యమగ్నమైయున్నది.

మ. ఘ. వ. నిజాం ప్రయాణ రహస్యం

వివిధాభి ప్రాయములు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ఢిల్లీకి ఏలేక యూరకనే వైస్రాయిగారి సందర్శనార్థమై పోయియుందురా? అందులో మంత్రివర్గము లోచేరిన పెద్దలతోను, పరివారముతోను బాటు బయలుదేరిన ఏదో గూఢార్థము ఉండవలెను. ఒకవేళ ఇపుడు ఫెడరేషను పెద్దచర్చలోనున్న సమస్యకొరకై హైద్రాబాదుసంస్థానము అఖిల ఫెడరేషనులో చేరేవిషయమై ఏవైనను సంభాషణలు జరిగియుండునేమో! మహారాజా కిషన్ ప్రసాద్ బహదర్ గారిని ఉద్యోగమునుండి విరమించుకొనునట్లు చేయుటకై ఒత్తిడికలిగించబడగా మ. ఘ. వ గారికి కిషన్ ప్రసాదుగారే కావలెననియుండుటచే, వారిఅభిప్రాయము సమక్షములో చర్చించుటకై వారు ఢిల్లీకిపోయియుండిరేమో' ఈవిధముగ జనులు హైద్రాబాదువారేగాక, బ్రిటిషుయిండియావారును నానాతీరుల అనుకొనుచుండగా. అసోసియేటెడు ప్రెస్సువారు కిషన్ ప్రసాదుగారు తొలగుదురనుమాట అసత్యము. వారు మ. ఘ. వ. నిజాంప్రభువుగారి రజతోత్సవాంతమువరకు తొలగరు. ప్రభువుగారు వారికి విశ్రాంతి [illegible] వరకు వారల్లే ఉద్యోగమందుందురు—అని రెండవవదంతిని ఖండించియుండెను.

మొదటివదంతి విషయములో "రాయిస్ వీక్లీ" పత్రిక ఇట్లు తలచుచున్నది: "సామ్రాజ్యరాజధానికి (ఢిల్లీ) నిజాముగారు ఏపనిలేకపోలేదు. లార్డువిలింగ్డనుగారు (వైస్రాయి) అనుకూలమని నిజాంగారు కనుగొనినారు. ఈవైస్రాయి ఈదేశమును వదలిపెట్టి పోవులోపల ఒరారును [illegible] వారికోరిక

ఎంతో
గూర్చి.
నకు తెలిసి
గారిది అనియు.
బ్రిటిషుయిండియా
రాష్ట్రపజానవగరము
జాంగారివిజంటును ఉం.
డు హైద్రాబాదునగరమున
రభున రెసిడెంటుబహదర్ గారు
జాంగారిపతాకమును బ్రిటిషుపతాక.
డ నాగపూరులో ప్రభుత్వభవనముపై.
చుండనిచ్చుటకును, నిజాంప్రభువుగారి రెం.
కుమారుని ఒరారు ప్రిన్సుఅని వ్యవహరించుట
కును వైస్రాయిగారు అంగీకరించినారట. కొని

మ. ఘ. వ. నిజాంప్రభువుగారు తమహాలీనాణ్యాము, హాలీనోట్లు ఒరారులో చెల్లవలెననియు, తమటపాకొర్టులున్ను ఒరారులో చెల్లవలెననియు కోరియుండిరి—అవిఏయు మేవిధముగా తీర్మానింపబడినదో తెలియుటలేదు అని ఆపత్రిక అనుచున్నది.

కొందరు సామాన్యజనులు "మరి ఫెడరేషన్ వచ్చుటవల్ల టపా, రైల్వే, నాణెము విషయములలో ఫెడరల్ ప్రభుత్వాధికారము చెల్లవలెనుకదా అప్పుడు మనకేపావుచుండగా మనటపాలు ఒరారులో చెల్లవలెనకోరుట ఎట్లు సంగతమగును? అని చిత్రము గానున్నది వారలకు మనసంస్థానము తనసామ్యాములు, టపాలు ఒరారులో చెల్లేషరతుమీదనే ఫెడరేషనులో చేరుటకు అంగీకరింపవచ్చును అనివారలకు తెలియుటకాబోలు.

ఇష్తెహారు

దీనివల్ల తెల్యచాయటము యేమనగా హుందూరు అబ్ కారి జిల్లా వరంగల్లు నిజామాబాదు మెదకు మహబూబ్ నగర్ నల్గొండ భోనగిర్ పట్టి బీ సెటరాజం సేటనూల్ తు మెన్నద తాలూకా మా రెడ్డి యెల్లారెడ్డి జిల్లా నిజామాబాదు, బీదర్ బీకు... ని, కరీంనగరం, వరంగల్లు, ఆదిలాబాదు మొదలగు జిల్లాలలో మద్రాసు సిస్టము జారిఅయియున్నది కావున యే గ్రామము యింతెజాముఅయి తెమద్రాస్ సిస్టమున్నైన అయినదో ఒకవేళ ఆ గ్రామములలో నెంబర్లు వేయకుండ గీయటము నిషేధయమయి యెవరైన సెంధి గుబరిచేసినట్లు అయితే మొఖదరుకు [illegible] అర్ధ [illegible] ఎన్ని [illegible] రుగీయ [illegible] అన్నదో ఆ కారము యివ్వబడును. ముఖబరికి వాడు దరఖాస్తు మొగుల దిలో పూర్తి పేరు గుంటిపేరు లేక సర్కిల్ [illegible] ఆదర్యాన మొహ [illegible] లేక మహాకమాసజామతుకు ఎందరై ను. సదరు దరఖాస్తులో యెన్నిరోజుల నుంచి గీస్తువున్నది లేక గీయటము అయివుంటే యెన్ని దినములు అయినది సాహాతుచేయవలెనది మొఖబరి చేసే వారిపేరు రహస్యముగా ఉంచబడును. యెవ్వరికిని తెలియచేయబడదు

(సహి) గులాంమహమ్మద్ సద్దీఖీ
మదద్గార్ నాజం అబ్ కారి

కంది		
కందిపప్పు		
పచ్చపెసలు		
పెసరపప్పు		
నల్లపెసలు		
మినుములు		
మినప పప్పు		[illegible]
ఉలవలు		[illegible]
జొన్నలు	,,	[illegible]
శిరి సెనగలు	,,	[illegible]
సెనగలు	క్రొత్తవి	,, [illegible]
పప్పు		,, [illegible]
తవుడు		,, [illegible]
పల్లిగింజలు		,, [illegible]
అలచందలు		,, [illegible]
అనుములు		,, [illegible]
[illegible]		,, [illegible]
తెల్లనువ్వులు		,, [illegible]
బెల్లము		,, [illegible]
నల్ల చక్కెర		,, [illegible]
తెల్ల చక్కెర	శేరంకి	.. [illegible]
మదరాసు చక్కెర	,,	
వేరుసెనగ	చిన్నవి	[illegible]
పసుపు		[illegible]
[illegible] కాయలు మొదలు		[illegible]
చింతపండు [illegible]		[illegible]
అల్లం	12 సేర్లకు మొదలు	[illegible]
[illegible]	40 సేర్లకు	[illegible]
వుల్లిగడ్డ	పల్లా 18	[illegible]
యెల్లిగడ్డ	,,	[illegible]
వేరుసెనగనూనె	12 సేర్లు	[illegible]
చింతపండు పాతది		[illegible]
కుసుమలు		[illegible]
[illegible]		[illegible]
లంకలు		[illegible]
లంకపప్పు		[illegible]
లంకపిండి		[illegible]
ధనియాలు	[illegible]	[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]
[illegible]		[illegible]

గండమాలనుండి విముక్తి

నాయొద్దకు ఒల్లలకు మెడలోగడ్డలు... [illegible] మొదలు... [illegible] బాధపడుచు... [illegible] ... గారి [illegible] ... [illegible] చెప్పుచు... వెలరూ ౮-౦-౦ లు

[illegible]
[illegible] గుల్బర్గా

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రములోకూడ ఉర్దూవిషయమైన ఆందోళన

గవర్నరుసతికి బాలికల ఉపాధ్యాయినుల మొఱ

పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రములో కొన్ని మాసములక్రిందట ప్రభుత్వ విద్యాశాఖవారు జారిచేసిన ఒకగష్తీ ౫ ఏండ్లతరువాత అప్పర్ ప్రైమరీతరగతులలోను, మిడిల్ తరగతులలోను ఉర్దూభాషద్వారా విద్యచెప్పుపద్ధతి అవలంబించవలెనని ఏబాలికల పాఠశాలలకుగూడ ప్రభుత్వమువారు ద్రవ్యసహాయము ఇవ్వరనియు, అట్టి స్కూలులో చెప్పువిద్యను ప్రభుత్వమువారు అంగీకరించరనియు ఆజ్ఞాపించినది.

ఇట్టివిషయమై శిక్కు బాలికోపాధ్యాయినులును, హిందూ బాలికోపాధ్యాయినులును కలిసి ౧౨౦ మంది ఆరాష్ట్రపు గవర్నరు సతివద్దకు పోయి ఆఉత్తరువును వాపసుచేసికొనవలెనని మొఱపెట్టిరి.

ఈఉత్తరువు అమలుజరుగుచో హిందీలోను, గురుముఖిలోను విద్యనేర్పు బాలికాపాఠశాలలన్నియు ఆపద్ధతి మానుకొనవలసియుండును. లేగా మూతపడవలసియుండును. రెండువిధముల తమకుకష్టము కలుగునని చెప్పను, వారలు ఇట్లు విన్నవించుకొనిరి: "మాలో చాలమంది విద్యనేర్పవలసి వినవలెను. మేము ఒక్కొక్కరము చాలమంది పిల్లలను పోషించవలసినవారము. మేముచదవము ఎన్నియోయేండ్లు కష్టపడి ఓటకలో ఈరెండుభాషలద్వారా (అనగా హిందీ, గురుముఖిబాషలద్వారా) మాత్రమే విద్యనేర్పించు పద్ధతిని నేర్చుకొంటిమి. ఆపద్ధతిని ఈఆజ్ఞ తీసివేయుచున్నది. మేమిపుడు యింకొకపద్ధతి నవలంబించజాలము." అంచు చె గ్రిగత్ సతిసహాయము ఈఆజ్ఞను రద్దుచేయించుటలో కోరఁబడినది.

కాంగ్రెసు సమావేశములోకూడ అఖిలభారత వ్యాయామ మహాసభ

ప్రపంచపుమేటియగు గామా కాంగ్రెసుకు వచ్చును

లక్నోలో జరుగనున్న కాంగ్రెసుమహాసభలోకూడ అఖిలభారతవ్యాయామ మహాసభ జరుగనున్నది. ఈమహాసభలో విష్ణుఘోష్, గోబర్ బాబు, ప్రొ పసర్ మాణిక్యరావు (బరోడా) మున్నగువారలు వ్యాయామప్రదర్శనములతో సభికులను రంజింపజేయనున్నారు. ఈ మహాసభలో పాల్గొనుటకై వ్యాయామములో ప్రపంచపుమేటియని పేరుగాంచిన గామాగారు రానున్నారు.

యక్షిణీ దీపము

రేగుశాఖవారు ఈక్రిందివిధముగా ఉపన్యాసముల నేర్పాటుచేసినారు:—

గురు: ౫ ఖుర్దాడు	గం: ౩	కొమాటిపురము
" ౧౨	"	" కబూతర్ ఖానా
" ౧౯	"	" గౌలిపురము
జది. ౨౬	"	" రామకోటు

సంయమమునుగూర్చి మహాత్ముని సందేశము

నేడు మన సంఘములో అత్మ సంయమమునకు అనుకూలమైన లక్షణమేదియు లేదు. మన పోషణరీతియు దానికి విరుద్ధమైయున్నది తమ బిడ్డలకు ఏదోఒకవిధముగ పెండ్లిచేసి, వారల సంతానోత్పత్తి కంసభ్యముగా ఉండ కంటెన్నా మాసెవలెననియు, ఎంతసేపటికిని తల్లిదండ్రుల విచారము. అవసరమైనచో వారలకు చిన్నవయస్సునందే పెండ్లిచేయబడును. వారల క్షేమాభివృద్ధి దేనినిగూర్చియు విచారమేఉండదు, పెండ్లిలో అది అంతములేక విందులు వేడుకలలో మునిగి, తేలుచుందురు......ఇకవారికి కామనిగ్రహము అసాధ్యము కాకున్నను దుస్సాధ్యమగుట యందు ఆశ్చర్యమేమి ఉండును?